ప్రజాశక్తి

మంగళవారం 30 సెప్టెంబర్ 2025



పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నూతన భవనాలు అనుమతులు మేరకే నిర్మాణాలను చేపట్టేలా ఒక సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని నగర కమిషనర్ నందన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా 20వ డివిజన్ ఇస్కాన్ సిటీ ప్రాంతంలో పర్యటించారు. ఖాళీ స్థలం పన్నులను పూర్తిస్థాయిలో చెల్లించి నిర్మాణాలు జరుపుకునేలా అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క నిర్మాణాన్ని అసెస్మెంట్ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు.డ్రైను కాలువలలో క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టి 24 గంటల్లోపు సిల్టును తొలగించాల్సిందిగా శానిటేషన్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు పి-4, బంగారు కుటుంబం ప్రచారానికి వేదికలగా మారుతున్నాయి...స్వయంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన నిరుపేద కుటుంబంలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు... ఈ ఏడాది మే 1న ఆత్మకూరులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పి-4పేరు కొన్ని కుటుంబాలను ఎంపిక చేశారు.. "బంగారు కుటుంబాలు" కింద ఎంపిక చేశారు.. సొంత ఇల్లు..పిల్లలకు ఒకొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం...భర్త జీవనోపాధికి ప్రత్యేక చర్యలు...ఆర్థికంగా ఎదుగుదలకు చేయూత.." ఇస్తామని సిఎం స్వయంగా మాటిచ్చారు... దత్తత తీసుకుని పారిశ్రామికవేత్త లక్ష రూపాయలతో మేకలు కొనిచ్చారు..అంతే బంగారు కుటుంబం అయిపోయింది... అధికారులు ముఖ్యమంత్రి మాట చెవికెక్కలేదు... ప్రభుత్వం ఇప్పటి వరకు 1,19,602 పి-4 కుటుంబాలను గుర్తించింది...అందులో 43,347 మందిని దత్తత తీసుకున్నట్లు, అందుకు 7,459 మంది మార్గదర్శకులను ఎంపిక చేశారు.

'బంగారు' జ్ఞానమ్మ బతుకుపోరాటం..!

- సిఎం హామీ అరకొర సాయం
- సొంతింటి కోసం పాట్లు
- పిల్లల "భవిష్యత్తు" నిధి కరువే
- 1,19,602 బంగారు కుటుంబాలు
- 43,347 పి4లో చేరిక
- 7,459 మంది మార్గదర్శకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పేదరికంలో ఉన్న కుటుంబాలను ఆర్థికంగా బలంగా తయారు చేయడానికి పి-4, బంగారు కుటుంబాలు కార్యక్రమం చేపట్టింది. పారిశ్రామికవేత్తలు కుటుంబాలు, గ్రామాలను దత్తత తీసుకొని, వారికి చేయూత ఇస్తారని, ఆ కుటుంబం ఆర్థిక, సామాజికంగా ఎదుగుదలకు కృషిచేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి సభలోనూ చెబుతున్నారు.. ప్రభుత్వ సాయంతోపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బిపిఎల్ కుటుంబాలకు దిగువనున్న వారికి ఆయా ప్రాంతాల్లో ఆర్థికంగా స్థిరపడ్డవారు చేయూత నివ్వడానికి పి-4, బంగారు కుటుంబాల పథకం తీసుకొచ్చింది. ఇందుకోసం గ్రామ సచివాలయాలను సంధాన కర్తలుగా నియమించింది. మార్గదర్శకుల పేరుతో జిల్లా వ్యాపితంగా 7,459 మందిని ఎంపిక చేశారు. ఆ కుటుంబానికి అవరమైన ఆర్థిక చేయూత, అవసరాలు, తీర్చి

అద్దె ఇంట్లో పిల్లలతో ఉంటున్న జ్ఞానమ్మ

వారిని ఆర్థికంగా బలంగా తయారుచేయడం ఈ పథకం ఉద్దేశం. ప్రభుత్వ లెక్కల ప్రకారం నెల్లూరు జిల్లాలో 43 మండలాల పరిధిలో 769 సచివాలయాల్లో 1,19,602 పి4 కుటుంబాలను ఎంపిక చేశారు. ఇందులో 3,16,330 మంది సభ్యులుండగా, ఇప్పటి వరకు 43,347 కుటుంబాలను 7,459 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నట్లు లెక్కలు చెబుతున్నారు... ఇంకా 75,887 కుటుంబాల దత్తత తీసుకోవాల్సి ఉంది.

ముఖ్యమంత్రి హామీ అమలు కాలేదు..!

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఏడాది మే 1న ఆత్మకూరు సమీపంలో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడే పి-4, బంగారు కుటుంబం పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. ఆరోజు ముఖ్యమంత్రి సభలో కొందరు పారిశ్రామికవేత్తలు నిరుపేదలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఆత్మకూరు మండలం, చెర్లో ఎడవల్లి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన మహిళ కత్తి జ్ఞానమ్మ హాజర య్యారు. ఆమెతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. నీకు ఏం కావాలి అంటూ ప్రశ్నించారు... సార్ నాకు "నలుగురు పిల్లలు, ఉండడానికి ఇల్లు లేదు.. నా భర్త కూలీ పనులకు వెళ్తారు. నేను ఏదైనా పనిచేసుకుంటాను.. నా కుటుంబానికి ఎలాంటి ఆధారము లేదు. మీరు సాయం చేయండి" అంటూ ప్రాధేయ పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభలో " నీకు ఇల్లు కట్టిస్తా.. మీ పిల్లలు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ చేస్తా.. హాస్టల్ లో చేర్పిస్తా.. నీవు బతకడానికి ఏం చేయాలో చేస్తా, నీ భర్తకు పనిచేయడానికి ఏం చేయాలో చేస్తా " అంటూ

పి4 క్రింద ఎంపిక చేసి సన్మానిస్తున్న సిఎం చంద్రబాబు

హామీ ఇచ్చారు. మర్రిపాడు ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్త నాగేశ్వరరావు ఆ కుటుంబాన్ని తాను దత్తత తీసుకుంటా, ఆర్థికంగా పైకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అటు తరువాత 12 మేకలను జ్ఞానమ్మకు తీసిచ్చారు. ఇది తప్ప ఏ సాయమూ అందలేదని తెలుస్తోంది. పిల్లలకు ఒక్కొక్కరికి లక్ష, సొంత ఇల్లు, భర్తకు చేయూత ఏదీ అందలేదు. తెలిసిన వారి పాత ఇంట్లో ఉంటున్నారు. పిల్లలు స్థానికంగా అంగన్వాడీ కేంద్రానికి వెళుతున్నారు. పారిశ్రామికవేత్త మేకలు తప్ప ఆ కుటుంబానికి ఏ సాయమూ అందలేదని తెలుస్తోంది. చిన్న మొత్తం ఇచ్చి చేతులు దులుపుకున్నారు .సిఎం హామీ ఇచ్చిన కుటుంబం పరిస్థితి ఇలా ఉంటే బంగారు కుటుంబం కింద ఎంపిక చేసిన 1.19 లక్షల కుటుంబాల పరిస్థితి ఏమిటో మరి....

12 మేకలు తీసిచ్చారు..

కత్తి జ్ఞానమ్మ

చంద్రబాబుసార్.. నాకు సాయం చేస్తామని చెప్పారు. నాగేశ్వరరావు సార్ లక్ష రూపాయలు ఇచ్చి 12 మేకలు తీసిచ్చారు. ఇల్లు కావాలని అడిగాను. జగన్ ప్రభుత్వం 9 అంకణాలు స్థలం ఇచ్చింది. అక్కడ ఏమీ లేదు. తెలిసిన వారి ఇంట్లో పిల్లలను పెట్టుకుని ఉంటున్నాను. నలుగురు పిల్లలకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున నాలుగు లక్షలు ఇస్తారని చెప్పారు. ఇప్పటి వరకు ఏం చేయలేదు. మా భర్త చిన్నచిన్న కూలీ పనులు చేసుకుంటున్నారు. నేను మేకలు మేపుకుంటు వస్తున్నాను. పెద్ద మార్పు ఏమీ కనిపించడం లేదు. మేకలకు పిల్లలు పుడితే వాటిని అమ్ముకుంటే చూడాలి. పిల్లలు ఇక్కడే అంగన్‌వాడీకి వెళుతున్నారు.

కత్తి జ్ఞానమ్మ

సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

పలు సమస్యల పరిష్కారం కోసం.. జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయకుమార్, జడ్పీ సిఇఒ మోహన్‌రావు, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల జిల్లాధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక సౌకర్యాలు

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసే అర్జీదారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నారు. అర్జీదారులు ఎక్కువగా వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా కూర్చునేందుకు వీలుగా క్యూలైన్ పందిళ్లను ఈ సోమవారం నుంచి ఏర్పాటుచేశారు.

పోస్టర్లు ఆవిష్కరణ

కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా తీసుకొచ్చిన జిఎస్టీ 2.0 ఫలాలు ప్రజలందరికీ అందించాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. సూపర్ జిఎస్టి... సూపర్ సేవింగ్స్ అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జిఎస్టి జాయింట్ కమిషనర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఎలకు పే స్కేలు అమలు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ధర్నా చేశారు.విఆర్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బంగీ సాహెబ్, కందుకూరు మండల విఆర్ఏల సంఘం గౌరవాధ్యక్షులు ఎస్ఏ గౌస్ పశాం జిల్లా నాయకులు జ్యోతి ధర్నాలోపాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ బంగీ సాహెబ్ కందుకూరు సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతూ కందుకూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకులకు 2 నెలలుగా జీతాలు చెల్లించలేదని, అధికారులు జీతాలకు సంబంధించి బిల్లులు వేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు, నైట్ వాచ్మెన్ డ్యూటీలు, బంగ్లాలో డ్యూటీలు వేస్తున్నారని, వీఆర్ఏల చేత అక్రమ డ్యూటీలు చేయిస్తున్నారని, వీఆర్ఏలు పార్ట్ టైం ఉద్యోగస్తులని,

అక్రమ డ్యూటీలు వేయించడం వలన వీఆర్ఏలు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నార తెలిపారు.కందుకూరు మండల నాయకులు సురేష్, లింగసముద్రం మండల నాయకులు వేణు, ఉలవపాడు మండల నాయకులు శ్రీనివాస్, శైలజ, విజయలక్ష్మి, శ్రీను, ప్రకాష్ కోటేశ్వరరావు ,సుశీలమ్మ వెంకటేశ్వర్లు, వెంకటరావు, మాల కొండయ్య, సురేంద్ర ఉన్నారు.

కిమ్స్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :ప్రపంచ హృదయ దినోవత్సవం సందర్భంగా కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నెల్లూరులోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి కిమ్స్ ఆసుపత్రి వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. గుండెపై అవగాహన కల్పిస్తూ 3 కిలోమీటర్లు వైద్యులు, సిబ్బంది ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి చీఫ్ అపరేటింగ్ ఆధికారి డాక్టర్ ఎస్. సతీష్‌కుమార్, హెఓడి అండ్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి.ఎస్. శ్రీనివాసరాజు సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాహెబ్ తోపాలు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ గుండె వ్యాధి గస్తులుకు కిమ్స్ ఆసుపత్రి నందు అనేక సదుపాయాలు అందిస్తున్నామ్నారు. గత 25 సంవత్సరాల నుంచి నెల్లూరు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్యసేవలందిస్తున్నామన్నారు. అత్యవసర చికిత్సలు అంతర్జాతీయ స్థాయిలో అందిస్తున్నామన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు డిఎస్పి సిహెచ్ బాలసుబ్రమణ్యం కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం తనిఖీ చేశారు. అన్ని రికార్డులు పరిశీలించారు. భాగంగా నేరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందే విధంగా చూడాలని సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్కె అన్వర్ బాషా పాల్గొన్నారు.

'ప్రకాశం'లో అధ్యాపకులకు శిక్షణ

కందుకూరు :కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాటర్పిల్లర్ వంటి ప్రముఖ బహుళజాతి సంస్థల్లో సాధించిన ఉద్యోగాల వెనుక ప్రధాన కారణం, అధ్యాపకులు నిరంతరం తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమేనని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ తెలిపారు.కళాశాల అంతర్గత నాణ్యతాభివృద్ధి మండలి సమన్వయంతో,వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ కె. సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ కె. శ్రీహరి, రిసోర్స్ పర్సన్స్ తో కలిసి సోమవారం కృత్రిమ మేధస్సు ప్రయోగశాలలో జనరేటివ్ కృత్రిమ మేధస్సు తాజా ధోరణులు శిక్షణా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జనరేటివ్ కృత్రిమ మేధస్సులో ఎంతో అనుభవం కలిగి, ఫ్యూచర్ ఓ.యస్. ఎడ్యుకేషనల్ మిషన్ సభ్యులుగా ఉన్న కర్రీ సతీష్, వి. బాలాజీ చుంచు నరేష్‌బాబు ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు..డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ,అధ్యాపకుల సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌డేట్ చేసుకున్నప్పుడే విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందించగలరని పేర్కొన్నారు.

ఘనంగా రాంబాబు ప్రమాణస్వీకారోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు ఆంధ్రప్రదేశ్ విద్యా,సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా సోమవారం అమరావతి సమీపంలో కుంచనపల్లి ఎస్ ఆర్ కళ్యాణమండపంలో పోకూరి రాంబాబు ప్రమాణస్వీకారం చేశారు. పోకూరి రాంబాబు మాట్లాడుతూ తనకి ఈ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి రావడానికి సహకరించిన కూటమి ప్రభుత్వానికి, ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ కుప్పం రాజశేఖర్ కి ధన్యవాదాలు తెలిపారు.పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు రూరల్ పార్టీ అధ్యక్షులు కష్ణారెడ్డి , గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జనిగర్ల నాగరాజు , బెజవాడ ప్రసాద్,ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు , చల్లా నాగేశ్వరావు, రెబ్బవరపు మాల్యాద్రి, నల్లూరి రమేష్, ముచ్చు శ్రీను, మహర్షి శ్రీను, గుర్రం మధుబాబు, చుండూరి శ్రీకాంత్, కామినేని అశోక్,గోచిపాతల మోషే, తలతోటి మస్తాన్, ముప్పవరపు వేణు, అత్తంటి శివ,చక్కా వెంకట కేశవరావు, గడిపూడి ప్రసాద్,దాసరి కొండలరావు పాల్గొన్నారు. నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే రాంబాబుకు అభినందనలు తెలిపారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలపై
ఉధృత పోరాటాలు చేయాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :వ్యవసాయ కార్మికుల సమస్యలపై ఉధృత పోరాటాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి మంగళ పుల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం వలేటివారిపాలెం ఉలవపాడు మండలాల సమన్వయ కమిటీ 4వ మహాసభలు మండలంలోని చెర్లోపాలెం గ్రామంలో ఎంపిపి స్కూల్ ఆవరణలో జరిగాయి. మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్ అధ్యక్షత వహించారు. తొలుత వ్యవసాయ కార్మికోద్యమంలో పనిచేసి ఇటీవల మృతిచెందిన చేవూరు మాజీ సర్పంచ్ నూతలపాటి నరసింహంకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంగళ పుల్లయ్య మాట్లాడుతూ పరిశ్రమలు, అభివృద్ధి పేరు చెప్పికూటమి ప్రభుత్వం మూడు కార్లు పండే వేల ఎకరాల భూమిని బలవంతంగా సేకరించి ఓ ప్రయివేటు వ్యక్తికి కట్టబెట్టడం సిగ్గుచేటని విమర్శించారు.ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు గత నాలుగు నెలలుగా కరేడులో సాగిస్తున్న ఉద్యమానికి వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలుముందు వరుసలో నిలవాలని సూచించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా కరేడు లో జరుగుతున్న భూసేకరణ వ్యతిరేక ఉద్యమంలో ప్రభుత్వ నిర్బంధాన్ని లెక్కచేయకుండా, ప్రభుత్వం అక్రమంగా పెట్టిన క్రిమినల్ కేసులను ఎదుర్కొంటూ పోరాటంలో తమ సంఘం తరపున ఉన్న గిరిజనులు, ఉద్యమ కార్యకర్తలు అగ్ర భాగంలో నిలిచారని తెలిపారు.

జాషువాకు ఘన నివాళి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు :మహాకవి గుర్రం జాషువా ఆశించిన విధంగా రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ఆ మహనీయుడికి మనం అందించే నిజమైన నివాళి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి గుర్రం జాషువా130వ జయంతి సందర్భంగా ఎం.ఇ.ఎఫ్ (మాదిగ ఉద్యోగుల సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, జాషువా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఎంఎల్ఎ జాషువా సాహిత్య సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుకి ఉద్యోగ సంఘ నాయకులు అందరూ ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించి, పౌరసన్మానం నిర్వహించారు .సభా అధ్యక్షులు జడ రామయ్య , ఎం.ఇ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భిక్షాలు, ముఖ్య వక్త డప్పోల్ల రమేష్, జిల్లా అధ్యక్షులు ఐజాక్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉద్యోగ సంఘ నాయకులందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మున్నంగి రమేష్, జలదంకి నర్సింగరావు, వర్ల దేవదాస్, యాదవ్ సంఘ నాయకులు మట్లే మాధవరావు, గిరిజన సంఘ నాయకులు జగన్నాథం వైకుంఠం, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, గోచిపోతల మోషే, రాయపాటి శ్రీనివాసరావు, రాయపాటి రాజశేఖర్, చదలవాడ శ్యాం ప్రసాద్, ఎండూరి పోతు లూరయ్య, గొడపేరు కాంతారావు ఉన్నారు.

15లోగా ఈకెవైసి చేసుకోవాలి

నెల్లూరు : అక్టోబరు 15వ తేదీలోగా గ్రామీణ ప్రాంతాలల్లోని ఉపాధి శ్రామికులందరూ తమ జాబ్ కార్డును ఈకెవైసి చేసుకోవాలని జిల్లా నీటి యాజమాన్యం సంస్థ పథకం సంచాలకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అనుసరించి ఉపాధి శ్రామికుల కుటుంబాలకు ప్రభుత్వం జారీ చేసిన జాబ్‌కార్డు 5 సంవత్సరాల వరకు అమలులో ఉంటుందన్నారు. నెట్‌వర్క్ లేని ప్రాంతాలల్లో ఉపాధి శ్రామికులు క్యాంపె యిన్ పద్దతిలో నెట్‌వర్క్ ఉన్న ప్రాంతాలకు వెళ్ళి ఈ కెవైసి చేయించుకోవాలన్నారు.

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా : జనసేన

ఉలవపాడు : మండలం పరిధిలోని రేషన్ దుకాణాలలో పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం పేద ప్రజలకు అందకుండా కొంత మంది డీలర్లు దారి మళ్లించి అమ్ముకుంటున్నారని మండల జనసేన నాయకులు మణికంఠ పవన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం గ్రీవెన్స్‌లో తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. అధికారులు స్పందించి ప్రజా పంపిణీ వ్యవస్థను గాడి లో పెట్టి ప్రజలకు పంపిణీ సక్రమంగా నిర్వహించాలని మణికంఠ పవన్ కుమార్ తహశీల్దార్‌ను కోరారు.

విద్యార్థికి నిర్బంధ ఉచిత విద్య

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 20 వ ఇస్కాన్ సిటీ ప్రాంతంలో హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో యాచక వత్తిలో ఉన్న ఒక బాలుడిని గమనించి మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత నిర్బంధ విద్య అమలులో భాగంగా వి.ఆర్ మున్సిపల్ హై స్కూల్ లో చేర్పించేందుకు బాలుని తల్లిదండ్రులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. గతంలోనూ ఇద్దరు యాచక బాలురులను వి ఆర్ హైస్కూల్లో కమిషనర్ చేర్పించారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు
ఎక్స్‌గ్రేషియా అందజేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :సంగం మండలం, పెరమన క్రాస్ రోడ్డు వద్ద చోటు చేసుకున్న ప్రమా దంలో 7 మంది మృత్యువాత పడింది అందరికీ తెలిసిందే. ఈ ప్రమాదంలో మరణించిన 7 మందికి సంబంధించిన బాధిత కుటుంబ సభ్యులకు కూటమి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను వెంటనే చెల్లించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులతో కలిసి సిపిఎం నగర కమిటీ కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు, కాయంబు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 17న పెరమన గ్రామం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి చెందారన్నారు. మృతిచెందివారంతా దళిత సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలన్నారు. కుటుంబంలోని పెద్దలు చనిపోవడంతో వారి పిల్లలందరూ దిక్కులేని వారైయ్యారన్నారు.సమస్య తీవ్రతను గుర్తించి ప్రభుత్వం మనిషికి రూ.5 లక్షలు అందజేసేందుకు సుముఖత తెలియజేసిందన్నారు. ఈ నగదుతోపాటు మరో రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా అందజేసి మృతుల కుటుంబ సభ్యులను ఆదు కోవాలని విజ్ఞప్తి చేశారు మృతుల కుటుంబ సభ్యులు ఎన్.వెంగమ్మ, ఎస్.ధనలక్ష్మి, కొండయ్య, ఎస్.అశ్విని ఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కలెక్టర్‌ను కలిసిన ఇంటూరి

కందుకూరు :ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హిమాంశు శుక్లాని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఇంటూరి నియోజకవర్గ అభివృద్ధి పనులు, స్థానిక ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి ముఖ్య అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు.

విద్యుత్ ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -సైదాపురం :11 కెవి విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి తీవ్రంగా గాయ పడిన సంఘటన కొమ్మిపాడు పంచాయతీ పరిధిలోని సోమవారం చోటుచేసుకుంది. వివరాల పెయింటింగ్ వర్కర్ సంతోష్ పనులు చేస్తున్న సమయంలో 11కెవి వైర్లు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రున్ని వెంటనే సహచర కార్మికులు ఆసుపత్రికి తరలించార్డ్ వ్యక్తి ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉండడంతో నెల్లూరు జిజిహెచ్ కు అక్కడినుండి తిరుపతికి తరలించినట్లు తెలిసింది.

పోషకాహారంపై అవగాహన

కందుకూరు :కందుకూరు ప్రాజెక్ట్ అర్బన్ బి సెక్టార్ లోని వెంకటేశ్వర నగర్ అంగన్వాడీ కేంద్రంలో సి డి పి ఓ కే ఉషారాణి ఆదేశాల మేరకు పోషణ మాహ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. సూపర్ వైసర్ లక్ష్మి దేవి, అంగన్వాడీ కార్యకర్త ఎం డి మజహార్ సుల్తానా,ఆయా యస్ కే షఖిల, తల్లులు పాల్గొన్నారు. ఒగూరులోనూ 8వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమం పెద్ద ఓగూరు అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ యు ప్రభావతి నిర్వహించారు.అంగన్వాడీ టీచర్స్ మాధవి, మాలతి ,రమణమ్మ ,కళ్యాణి, హెల్పర్ అమల హాజరైనారు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore

I.A.No. 495 / 2024
O.S.No. 295 / 2020

Between:
Andhra Pragathi Grameena Bank,
Nellore Branch, Rep.by its Manager
- Petitoner / Plaintiff

Vs

1. Thupili Dasaradharami Reddy (Died)
2. Thupili Sridhar Reddy
3. Thupili Sudarsanamma (Praposed D-3)
4. Thupili Rama Mohan Reddy
(Proposed D-4) - Respondents / Degendants

Notice to Respondents

D-3 : Thupili Sudarsanamma,
W/o **Thupili Dasaradharami Reddy,** Hindu, aged about 65 years, housewife, R/o D.No. 16-3-868, 2nd Lane, Near Ramalayam, Haranadhapuram, Nellore City.
D-4. Thupili Rama Mohan Reddy,
S/o **Thupili Dasaradharamireddy,**
Hindu, aged about 48 years, Agriculturist, R/o D.No. 16/3/1239, 2nd lane, Haranadhapuram, Nellore City.

పై నంబరు కేసులో పిటీషనర్ మీ మీద పై వారి కోర్టులో నెం-1 మరియు నెం-2 వ ప్రతివాదులపైన మనీ రికవరీ దావాను వేయగా నెం-1 ప్రతివాదికి LR's గా నెం. 3 & 4 ప్రతివాదులని పైన తెలిపిన IA ద్వారా ప్రతిపాదించగా, ఇందు విషయము పైన వారికి ఏదైనను ఆక్షేపణలు ఉంటే **తేది: 14-10-2025 న ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరు కావాలని తెలియజేస్తూ ఈ ప్రకటన వేయడమైనది.

కె.వి. సుబ్బారెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
వాదితరపు న్యాయవాది, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.

O.S.No. 838 / 2024

Canara Bank, Formally Known as **Syndicate Bank,** Represented by its **Branch Manager,** Dargamitta Branch, Nellore. - Plaintiff

Vs

1. MD. Noorulaine
2. Syed Khamuruddin - Defendants

Notice

To,
D2. Syed Khamuruddin,
S/o **Khizuruddin,**
D.No. 12-312, Kamasali Street,
Mullumudi Busstand, Santhapet,
SPSR Nellore District-524001.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే06-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the Principal Junior Civil Judge : Nellore.

O.S.No. 544 / 2024

Union Bank of India,
Erstwhile Corporation Bank, Muthukur Branch, Nellore. Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Isanaka Subba Reddy - Defendant

Notice

To,
Isanaka Subba Reddy,
S/o **Venkata Rami Reddy,** Epuru Village,
Epuru Post, Muthukur Mandal,
SPSR Nellore District-524344.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే27-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the Principal Junior Civil Judge : Nellore.

O.S.No. 643 / 2023

Canara Bank, Brindavanam Branch,
Erstwhile **Syndicate Bank,** Nellore,
represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. Sk. Zameer Ahmad
2. Kaveripakam Subrahmanyam - Defendants

Notice

To,
D1. Sk.Zameer Ahmad,
Sha-E-Madeena medical & Family Store,
Janda Street, Nellore,
SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే27-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

బాధితులకు నష్టపరిహారాన్ని అందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : సంతపేట ప్రాంతంలోని పాత గుడ్ల మార్కెట్లో ఇటీవల కాలంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతిపత్రం అందజేసింది. సోమవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులు కలెక్టరును కలిసి తమ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి నష్టపరిహారం అందజేసేందుకు జిల్లా అధికారులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు బాధితులు మాట్లాడారు. ప్రభుత్వం నుండి ఒక్కొక్క షాపుకు రెండు లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ తమ వంతు సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం రమేష్, బీవీ రమణ, సిపిఎం నాయకులు జి సురేష్,సిపిఐ నాయకులు సిరాజ్, షాన్ వాజ్, అజీజ్ పాల్గొన్నారు.

బిట్రగుంట అభివృద్దే లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట : వెనుకబడిన బిట్రగుంట ను అభివృద్ది బాటలో నడిపించడమే లక్ష్యంగా కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి ముందుకు వెళ్తున్నారని బోగోలు మండల టిడిపి మాజీ సర్పంచ్, సీనియర్ టిడిపి నాయకులు ప్యాట్రిక్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎంఎల్ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి బిట్రగుంటలో లాజిస్టిక్ హబ్ ఏర్పాటు చేయాలని, రైతు సమస్యల గురించి గళమెత్తి మాట్లాడిన సందర్భంగా బిట్రగుంట సీనియర్ నాయకులు, పాట్రిక్, మెతుకు వెంకట శేషయ్య, దేవరాల తిరుపతి, కొల్లు రవీంద్ర, బుర్రి వెంకట్రావు, మహిళా నాయకురాలు పార్వతి, కృష్ణ, అద్దుత రాజ్, అంథోనిరాజ్ వారి నివాసానికి వెళ్లి ఆయనను శాలువాతో సన్మానించారు. వారు మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న 950 ఎకరాల రైల్వే భూముల్లో లాజిస్టిక్ హబ్ పార్కును ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులున్నారు.

షరతుల్లేకుండా 'వాహన మిత్ర' అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కి షరతులు లేకుండా వాహన మిత్ర పథకాన్ని అమలు చేయాలని కోరుతూ ఆటో కార్మిక సంఘం సిఐటియు రూరల్ కమిటీ కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పిడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు కె సురేష్, ఎం రాజా, సిఐటియు రూరల్ అధ్యక్షులు, ఆటో కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం సుధాకర్ నరసింహారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కె పెంచలయ్య డి లవన్ కుమార్, ఆటో కార్మిక సంఘం రూరల్ ఆఫీస్ బేరర్స్ ఎస్కె షాన్వాజ్ యస్ డి హమీద్ పాల్గొన్నారు.

సత్వరమే బాక్స్ టైపు బ్రిడ్జి నిర్మించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 21వ డివిజన్ పరిధిలోని కొండాయపాళెం రైల్వే గేటు ప్రాంతంలో బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతూ 20, 21వ డివిజన్ సిపిఎం శాఖల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట 20,21 డివిజన్ సిపిఎం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాయపాళెం రైల్వే గేటు ప్రాంతంలో బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించాలని కోరుతూ స్థానిక ప్రజల నుంచి ఇటీవల సంతకాల సేకరణ కార్యక్రమం సిపిఎం నిర్వహించిందన్నారు. స్థానిక ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రం కలెక్టరుకు అందజేసి సమస్యను ఆయన వివరించామన్నారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాసులు, బి.నాగేశ్వర రావు, శాఖ కార్యదర్శులు ఎస్ రమణయ్య, సిహెచ్ రత్నం, అల్లూరు శ్రీనివాసులు, డి మార్ట్ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు మణి, మని, యూనియన్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్లో అధునాతన సర్జరీ సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు : మహానగరాలకే పరిమితమైన వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ డిపార్ట్ మెంట్ సేవలు ప్రస్తుతం నగరంలోని మెడికవర్ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని, ఈ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెడికవర్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ సువర్ణ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సేవలకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ జి.రాజేశ్వరి, ఎంఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ వాకముడి ప్రకాష్, డాక్టర్ పి. చెంద్రశేఖర్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ సి.అమరేంద్ర రెడ్డి, డాక్టర్ కె.రాహుల్ బాబు, మెడికవర్ సెంటర్ హెడ్ జి. రంజిత్ రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

కాటన్ సంచులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఉచిత కాటన్ సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి ఎక్స్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ శ్రీరామ్ మనోహర్, ఇనీద్ సెక్రటరీ టి.విజయభాస్కర్ రావు మాట్లాడారు. ప్లాస్టిక్ కాలుష్యం అనేక ప్రమాదంలో తీవ్రమైన పర్యావరణ సమస్యగా ఉందన్నారు. దీనిని నివారించడానికి ప్రతి వ్యక్తిగత, సామాజిక, ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఇది ఒక చిన్న గొప్ప కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ జెవివి కోశాధికారి బి.సుబ్బారామశర్మ, ఉపాధ్యక్షులు కండకట్ల. నారాయణ, ఎస్.కె. భాదర్ బాషా, ఎస్.కె.బాషా, పి.కల్యాణ్, జి. కళ్యాణి, సి.శారద, గుంతకల్ శివయ్య, ఎం.వి.ఎస్. ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పొలం సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఎంస్పేట : మండలంలోని గుడిపాడు గ్రామపంచాయతీ గ్రామ రైతులు, ఎస్ఎస్ పేట మండల రైతు సంఘం కార్యదర్శి వేణు గోపాల్ రెడ్డి, అద పోలానికి సంబంధించిన ఏడుగురు భాగస్తుల తహశీల్దార్ కె.బాబీ కుమారిక గ్రీవెన్స్ సందర్భంగా అర్జీని సమర్పించారు. అనంతరం రైతుసంఘం కార్యదర్శి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సర్వే నెంబర్ పూర్తి విస్తీర్ణం 16 ఎకరాల 45సెంట్లు భూమి మా పూర్వీకుల నుండి శాంతంగా సంక్రమించి ఉన్నదని, తమ భూమిని సర్వే నిర్వహించి, తమకు హద్దులు చూపించాలని తెలియజేశారు.

సబ్జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జీ ఎ.గీతావాణి హాజరై మంచి ప్రవర్తనతో నడుచుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని, అలాగే చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అవసరం ఉన్న వారికి ఉచిత న్యాయ సహాయం వున్న ఆహార పదార్థలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబరు ఐ.సాయిప్రసాద్, జైలు సూపరింటెండెంట్ దిన సుబ్బయ్య, లోక్ అదాలత్ సిబ్బంది, జైలు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో సరస్వతి పూజ

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్ ప్రభుత్వ శాఖ గ్రంథాలయ ఆవరణలో గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వర ఆధ్వర్యంలో సరస్వతీ దేవీఅమ్మవారి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోక్ అదాలత్ సభ్యులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వర మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానానికి పంచే కేంద్రాలని, సరస్వతీ అమ్మవారిని పూజించుకోవడం సాంప్రదాయమని తెలియ జేశారు. కార్యక్రమంలో గ్రంథపాలకులు బొమ్మల కోటేశ్వర్, ఆఫీస్ సబ్జైలు కావలి స్టైబల్ బి.చెంచెరిరావు, యూట్యూబర్ కమ్మర రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రీసర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి-ఎంస్పేట : మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో సర్పంచ్ ముప్పూరి ధనమ్మ ఆధ్వర్యంలో రీ సర్వేపై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆ గ్రామ రైతులతో మాట్లాడుతూ పొలాలకు సంబంధించిన వన్ బి, అడంగల్, మ్యుటేషన్ వంటి సమస్యలు ఉంటే అర్జీలు సమర్పించాలని, ఇదేవిధంగా గతంలో జరిగిన పొరపాట్లను సైతం సరిదిద్దుతామని తెలియజేశారు. అనంతరం రైతులు వివిధ సమస్యలపై అర్జీలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి మాజీ జిల్లా యువత నాయకులు ఏలూరి మాల్యాద్రి నాయుడు, ఆర్ఐ మస్తాన్వలి, సర్వేయర్ అజీజ్ తదితరులున్నారు.

రైతుల హక్కుల కోసం గళం

ప్రజాశక్తి-కోవూరు

కౌలు రైతుల హక్కుల కోసం ఎపి రైతుసంఘం గళమెత్తుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా 4వ మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో ముత్యాల గురు నాథం జిల్లా అధ్యక్షుడిగా, తుళ్లూరు గోపాల్ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. 27మంది సభ్యులతో నూతన జిల్లా కమిటీ, 9 మంది ఆఫీస్ బేరర్లను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభకు ముఖ్య అతిథిగా కౌలు రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణయ్య మాట్లాడుతూ "ఎన్నికల సమయంలో కౌలు రైతులకు కొత్త చట్టం తెస్తానని, అన్నదాత సుఖీభవ అందిస్తానని వాగ్దానం చేసిన ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ముఖం చాటేసిందన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల కౌలు రైతులు అనేక కష్టాలు, నష్టాలు ఎదుర్కొంటున్నారు" అని మండిపడ్డారు.

మాట్లాడుతున్న కౌలు రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణయ్య

అధ్యక్షుడిగా ముత్యాల గురునాథం

కార్యదర్శిగా తుళ్లూరు గోపాల్

మహాసభలో ఆమోదించిన ప్రధాన తీర్మానాలు

కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కొత్త కౌలు చట్టం అమలు చేయాలని, యూరియా ఎరువులు సమయానికి అందించాలని, కొనుగోలు కేంద్రాలు రైతుల ప్రయోజనాల కోసం మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు చంద్ర రాజగోపాల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెహానాబేగం, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-కావలి

సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

కావలి పట్టణంలో డైలీ కార్మికులుగా పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులను ఆప్కాస్లో చేర్చాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ ఫణికుమార్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్షుడు పసుపులేటి తిరుపాలు మాట్లాడుతూ పట్టణంలో సంవత్సరాల తరబడి డైలీ కార్మికులుగా పగలు రాత్రి వేళలో పారిశుధ్య పనులు చేస్తున్నారని వీరికి కనీస వేతనాలు ఇవ్వడం లేదని సంవత్స రాలు తరబడి తక్కువ వేతనాలతో ఎక్కువ పనులు చేయిస్తున్నారని ఇది చాలా అన్యాయమన్నారు. పెరిగిన ధరలతో వచ్చే తక్కువ జీతాలతో కుటుంబాలు గడవక చాలా ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని తక్కువ జీతాలు ఇచ్చి, ఎక్కువ పనులు చేయించడమే ప్రభుత్వ ఆలోచనగా ఉందన్నారు. డైలీ కార్మికులుగా పనులు చేస్తున్న కార్మికులకు మున్సిపల్ అధికారులు సమస్యలు పరిష్కరించడం లేదనీ సెలవులు లేకుండా వీరి చేతపనులు చేయిస్తున్నారని సెలవు కావాలని కార్మికులు అడుగుతుంటే డైలీ కార్మికులకు సెలవులు ఉండవని అధికారులు చెబుతున్నారన్నారు. ఇదెక్కడ న్యాయమని, ఇప్పటికైనా కమిషనర్ జోక్యం కల్పించుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల అందరిని పర్మినెంట్ చేయాలని కనీసం వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశల వారీ పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.పెంచలయ్య, వై.కృష్ణమోహన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె.బాబు, ఒంగోలు రమేషు, తన్నీరు దొరసాని, ఒంగోలు రాణి, ఒంగోలు కల్పనతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రోడ్డు స్థలం ఆక్రమణ

- అవస్థల్లో రైతులు, శ్మశానానికి వెళ్లే వారి అవస్థలు
- ప్రభుత్వాధికారులు పట్టించుకోవాలని వినతి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని గుమ్మళ్ల దిబ్బ వద్ద ఉన్న హై స్కూల్ నుంచి మ్యాంగో లేఅవుట్ వరకు సోమ గోపాల్ అనే వ్యక్తి 10 అడుగులు రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్నాడని స్థానిక రైతులు, శ్మశానికి వెళ్లే బాధితులు తహశీల్దార్కు వినతిపత్రం సమర్పించారు. స్థానికుల వివరాలమేరకు.. గుమ్మళ్ల దిబ్బ వద్ద ఉన్న హైస్కూల్ నుంచి మ్యాంగో లేఅవుట్ వరకు పది అడుగుల వరకు ఆక్రమణకు గురైందని, దీంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు వాపోయారు.ఇక్కడ నుంచి ప్రతి నిత్యమూ రైతులు, కూలిపనులు చేసుకునే వారు పొలంవద్దకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నామని, అదే విధంగా శ్మశానానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని వాపోయారు. వరి కోతలప్పుడు పిండి కట్టలు తీసుకెళ్లాలంటే అవస్థలు పడుతున్నామన్నారు. సంబంధిత అధికారులు ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించి రైతులకు, స్థానికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

మాట్లాడుతున్న చైర్పర్సన్ వెంకటరమణమ్మ

'లోక్ కళ్యాణ మేళా'ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : చిరు వ్యాపారుల్లో చిరునవ్వు చూడడం కోసమే లోక్ కళ్యాణ్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకట రమణమ్మ పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన్మదిన సందర్భంగా లోక్ కళ్యాణ్ మేళాను సోమవారం మెప్మా ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వీధి వ్యాపారాలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ మేళాలో భాగంగా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని ఆకర్షించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్చైర్మన్ షేక్ సర్దార్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, మెప్మా అధికారులు, ఐసిడిఎస్ బ్యాంకర్స్ పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా పాఠ్యపుస్తకాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలు డిపో నుండి వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మొత్తం 9530 సెకండ్ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంకు వచ్చాయని దసరా సెలవులు అనంతరం రెండవ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను పాఠశాలలకు పంపిణీ చేస్తామని తెలిపారు.

సమగ్రాభివృద్ధే కూటమి ధ్యేయం

ప్రజాశక్తి-లింగసముద్రం

ప్రారంభోత్సవం చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

ప్రజలకు సంక్షేమం, మౌలిక వసతులు కల్పించి సమగ్రాభివృద్ధి సాధించ డమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం లింగసముద్రం మండలం, చినపవని, అంగిరేకులపాడు, మేదరమిట్లపాలెం పంచాయతీల్లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కనీసం గుంతలు కూడా పూడ్చలేని స్థితిలో ఉందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తోందన్నారు. రూ. 2 కోట్ల నాబార్డ్ నిధులతో చినపవని గ్రామం నుంచి అంగిరేకులపాడు వరకు నిర్మించిన నూతన తారు రోడ్డును ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. రూ.10 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చినపవని పంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామంలో నిర్మించిన అంతర్గత సీసీరోడ్లను ప్రారంభించారు. రూ.24 లక్షల పంచాయతీ నిధులతో: మేదర మెట్లపాలెం పంచాయతీలో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ.25 లక్షల నిధులతో చినపవని గ్రామంలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల నిధులతో: మేదరమెట్ల పంచాయతీలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చినపవనిలో నూతన గోకులం షెడ్లు, పంచాయతీకి సంబంధించిన డంపింగ్ యార్డ్ (చెత్త నుండి సంపద తయారీ కేంద్రం)ను ప్రారంభించారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, చినపవని మేదరమెట్ల పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మోతుకూరి పర్వతాలు,కూరపాటి విజయభాస్కర్, పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, మేదరమిట్లపాలెం సర్పంచ్ కూరపాటి మాధవి, శ్రీనివాసులు, ముళ్ళపాటి చౌదరి, పోకూరి రవీంద్ర, కేశినేని నాగేశ్వరరావు, పూరిమిట్ల మాల్యాద్రి, ముళ్ళపాటి మహేష్, ముళ్ళపాటి బుజ్జమ్మ కొడాలి కోటేశ్వరరావు, అల్లం సుబ్బారావు, ముప్పురాజు వెంకటేశ్వర్లు, షేక్ నాయబ్ రసూల్, రంగయ్య, గొర్రెపాటి సాంబయ్య, రఫీ, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు కూటమి నాయకులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అంగన్వాడీ వర్కర్లకు నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలోని నూతనంగా అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పోస్టులకు నియమితులైన 30 మందికి సోమవారం స్థానిక ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి సిడిపిఒ సౌజన్యతో కలిసి నియామక పత్రాలను అందజేశారు. కావలి నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు ఆయాల పోస్టులు భర్తీ కావడంతో వారికి నియామక పత్రాలు అందజేశామన్నారు. విధుల్లో చేరుతున్న అంగన్వాడీ ఆయాలు, కార్యకర్తలు పిల్లలపై కష్టంతో కాకుండా ఇష్టంతో విధులు నిర్వహించాలన్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించే మొదటి ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లే అన్నారు.

పంచాయతీల్లో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

పంచాయతీల్లో ఉండే స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ పంచాయతీల్లో ఇళ్లకు వచ్చే కొళాయి నీళ్ళు ఎర్రగా వస్తున్నాయని, వీధులలో ఉండే కరెంట్ స్తంభాలకు వీధి దీపాలు లేక ప్రజలు చీకట్లో నడుస్తున్నారన్నారు. అలాగే గిరిజన కాలనీ ప్రజలు మంచి నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ ఉండే బోరు చెడిపోయిందని, దానికి మరమ్మతులు చేసి మంచినీటి సమస్యను పరిష్కారించాలన్నారు. అలాగే గిరిజన కాలనీ ఇళ్ళ మధ్య ఉండే వంకలో చెక్ డ్యామ్ గతంలో నిర్మించారని దాని వలన వర్షపు నీరు ఆగిపోవడం వల్ల వంక అవతలి వారు రావడానికి వీలు లేదని ఆ చెక్ డ్యామ్ను తొలగించాలని కోరారు. అలాగే గ్రామ పంచాయతీలో ఉండే అన్ని వీధులకు సిమెంట్ రోడ్లు నిర్మించి డ్రైయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలపై స్పందించిన ఎంపిడిఒ పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు త్వరతిగతిన ఈ సమస్యలు అన్ని పరిష్కారం చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం గిరిజన శాఖ కార్యదర్శి నాగులూరు వెంకటేష్, అంకయ్య, వంశీ, లక్ష్మయ్య, శివ, గంగులయ్య, మణి, పెంచల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య

ప్రజాశక్తి-ఎంస్పేట

స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు ఎపిఎం పి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ బంధ అధ్యక్షురాలు షేక్ నసీమా అధ్యక్షతన మండల సమాఖ్య ఈసీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపిఎం మాట్లాడుతూ మండలంలోని పొదుపు గ్రూపు సభ్యులకు స్త్రీ నిధి లోన్స్, ఉన్నతి లోన్స్, సిఐఎఫ్ లోన్ మంజూరు కోసం ఏయే గ్రూపునకు ఎంత అమౌంట్ మంజూరు చేయాలో అనే విషయాన్ని ముందుగానే రిక్వెస్ట్ పెట్టాలని తెలియజేశారు. అదేవిధంగా గతంలో తీసుకున్న రుణాలను నూటికి నూరుశాతం రికవరీ చేయాల్సిన బాధ్యత విఒఎ, సిసిల దేనిని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సీడ్ సర్వే 100శాతం కంప్లీట్ చేయాలని తెలిపారు. సమావేశంలో సిసిలు, ఎఫ్పిఒ సిసిలు, విఒఎలు, సంఘ బంధ సభ్యులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఉత్తర కాలువతో అన్యాయం

ప్రజాశక్తి-జలదంకి

ఈ ప్రాంతంపై ఇక్కడి రైతులపై గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఉత్తర కాలువ వల్ల ఉదయగిరి నియోజకవర్గంకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని బ్రాహ్మణక్రాకలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాకర్ల ప్రారంభించారు. మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కరియావుల అప్పల నాయుడు అధ్యక్షతన జరిగిన రైతు సమావేశంలో కాకర్ల మాట్లాడుతూ 149 చెరువులున్న ఈ నియోజకవర్గంలో రాళ్లపాడు లాంటి రిజర్వాయర్ లేకపోవడం గత పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. సాగునీటి వసతి ఎలా ఉన్నా తాగునీటికే తంటలు పడాల్సిన దుస్థితి కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఒంటేరు జయచంద్ర రెడ్డి, మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు పూనూరు భాస్కర్ రెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, సంఘం డైరెక్టర్లు ముచ్చాల మధుసూదన్ రెడ్డి, జానీ భాషా, వ్యవసాయ శాఖ ఎడి శేషగిరి బాబు, వ్యవసాయ అధికారిణి శ్రీవాణి, రైతులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

మహారాజశ్రీ మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో : ఒంగోలు
A.S.No. 67/2024
Between:
అక్కల వెంకటేశ్వర్లు ...అప్పిలెంటు / వాది
And
ది బ్రాంచ్ మేనేజర్, ఏ.పి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ వగైరాలు ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు
నోటీసు
To.
అక్కల వెంకట సుజాత, తండ్రి వెంకట సుబ్బయ్య, భర్త మోహన్, నివాసము బుచ్చి రెడ్డిపాలెం గ్రామం మరియు మండలం, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లురు జిల్లా.
పై నెంబరు అప్పిల్ సూటులో 8వ రెస్పాండెంటు / ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపించిననూ మీకు నోటీసు జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది: 22.10.2025 కి వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం. 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ మీ లాయర్ గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేని యెడల అప్పిలెంటు మీ పరోక్షంగా తీర్మానించుదురు అని తెలియజేయడమైనది.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
నాగిశెట్టి మోహన్ దాస్,
మామిడాల మనోహర్,
అడ్వకేట్స్, ఒంగోలు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కావలి

చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

అనారోగ్యం బారిన పడి వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 47 మందికి రూ.30,50,513 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఇప్పటివరకు 639 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5,80,26,131 సహాయం అందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ముందంజలో ఉందన్నారు. ఇప్పటివరకు 955 అప్లికేషన్లు అందగా, వాటిలో 639 మందికి నిధులు జమ చేశామని, మిగతా లబ్ధిదారులకు త్వరలోనే సహాయం అంద జేస్తామని స్పష్టం చేశారు. వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా పేదల కోసం సహాయం చేసేందుకు ముఖ్యమంత్రి ముందుకొస్తున్నారు. రోజూ సగటున 60మంది రిలీఫ్ ఫండ్ కోసం మన వద్దకు వస్తున్నారని, ఎవ్వరినీ నిరాశ పరచకూడదన్న దృఢ సంకల్పంతో సిఎం ముందుకు వెళ్తున్నారని ఎంఎల్ఎ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎన్టిఆర్ వైద్య సేవ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల వరకు బీమాసౌకర్యం లభిస్తుందని, ఇది ప్రజలకు గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఏ ఒక్కరూ వైద్యానికి అప్పులపాలు కాకూడదు అన్నదే ప్రభుత్వ ధ్యేయం అని ఎంఎల్ఎ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్రకార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరి శ్రీనివాసులు, అల్లూరు మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

PASSPORT LOST
I, SHAIK KARIMULLA S/o SHAIK JANI BASHA, Residing at D.No.26-5-226, Venkata Reddy Nagar, Near Bank of India, Vedayapalem, Nellore - 524004, SPSR Nellore Dt, AP. I have lost my **Passport bearing No. M3786479,** While I was travelling from my house to Xerox center, Vedayapalem, Nellore on 12/09/2025. If anyone found please inform at the above address.

కలెక్టర్కు వినతి

ప్రజాశక్తి-ఎంస్పేట : మండలంలోని గుడిపాడు గ్రామ ఎస్టి కాలనీవాసులు దళిత గిరిజన సంఘాల జెఎసి మండల గిరిజన నాయకులు జి.రవికుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్కు గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కాలనీలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు. ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా తమ కాలనీలో పెన్నా వాటర్ సప్లై తమ ఏరియాలో వస్తుందని, ఇటీవల కాలంలో నీటి సరఫరా ఆగిపోవడం తో, తాము నీటి కోసం అవస్థలు పడుతున్నామన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-మర్రిపాడు : మర్రిపాడు మండల బాటలో పేకాట స్థావరంపై సోమవారం ఎస్ఐ శ్రీనివాసరావు తన సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. గ్రామంలోని ఓ గృహంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో దాడులు చేశారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 9మందిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి రూ.4600 నగదు, నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని స్టేషన్కు తరలించారు. కేసు నమోదు చేశారు.

పలుచోట్ల సివిల్ రైట్స్డే

ప్రజాశక్తి-ఉదయగిరి : భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ హక్కులు ఒక్కటే అని తహశీల్దార్ ఎల్.రామ్మోహన్, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి సివిల్ రైట్స్ డేలో పలు సమస్యలకు పరిష్కారం మార్గాలు తెలియజేశారు. అందులో భాగంగా మండలంలోని జి.చెర్లోపల్లి ఎస్సి కాలనీలో జరిగిన సివిల్ రైట్స్డే సమావేశంలో ప్రారంభోత్స ప్రసంగాన్ని మండల అభివృద్ధి అధికారి తోట శ్రీనివాసులు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు మూడు నెలలుగా నీరు రావడంలేదని ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా అందడం లేదని గ్రామంలో ఉన్న అక్రవర్ణాల గొడవలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా లీగల్సెల్ నాయకులు రవి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎంస్పేట : మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలోని ఎస్టి కాలనీలో సోమవారం డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన కాలనీవాసులతో మాట్లాడుతూ ప్రధానంగా వారికి సంబంధించిన సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పూరి ధనమ్మ, ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, ఆర్ఐ మస్తాన్వలీ, ఆ గ్రామ నాయకులు మాల్యాద్రి నాయుడు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

In The Court of The III rd Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 423 / 2023
M/s. Canara Bank, (e-Syndicate Bank)
Rep.by its **Branch Manager,**
Aditya Nagar Branch, Nellore City,
SPSR Nellore District. - Plaintiff
Vs
1. Undralla Vivek Kumar
2. P.M.Vasanth Kumar - Defendants
Notice
To,
D1. Undralla Vivek Kumar,
S/o **Narasaiah,** R/o Flat No.301, Bhavani Park Center, 9th Lane, Ramji Nagar, Nellore City, SPSR Nellore District.
D2. P.M. Vasanth Kumar,
S/o **Thimothy,** R/o 8-991, goods shed road, Sullurupet, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంక్లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-10-2025** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.చందన, B.Com., B.L.,
యం.ఉపేంద్ర, B.A., B.L.,
వాది తరపు న్యాయవాదులు, నెల్లూరు.

In The Court of The III rd Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 288 / 2025
M/s. Canara Bank, (e-Syndicate Bank)
Rep.by its **Chief Manager,** Main Branch,
Brindavanam, Nellore City,
SPSR Nellore District. - Plaintiff
Vs
1. Palakeerthi Yasodamma
2. Palakeerthi Ravi - Defendants
Notice
To,
D1. Palakeerthi Yasodamma,
W/o **Venkaiah,** D.No.25/3867, VengalaRao Colony, A.K. Nagar Post, Nellore-4, Nellore City, SPSR Nellore District.
D2. Palakeerthi Ravi, S/o **Venkateshiah,** D.No.25/1249, Vengalarao Nagar, Nellore-4, Nellore City, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంక్లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే20-10-2025** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.చందన, B.Com., B.L.,
యం.ఉపేంద్ర, B.A., B.L.,
వాది తరపు న్యాయవాదులు, నెల్లూరు.

పలువురికి ఎంఎల్ఏ పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన దాసరి వెంకయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్ఏ కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కడనూతల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు చల్లా నారాయణ అనారోగ్యం బారిన పడి వైద్యం తీసుకుంటూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారి నివాసానికి చేరుకొని నారాయణను పరామర్శించారు. . విషయం తెలుసుకున్న వారి వారి కుటుంబాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బాధితులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్:నెల్లూరు సంతపేట లోనే పాత వస్త్రం మార్కెట్లో ఇటీవల విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహు తి అయిన షాపు లను వైయస్సార్సీపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం సందర్శించి బాధితులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి జరిగిన నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకుని అనంతరం బాధితులు 30 కుటుంబాలకు తర్వాత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బియ్యం నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పరవత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సంతపేట పాత వస్త్ర దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం పేదలకు ఎంతో నష్టం నష్టం కలిగించిందని ఏ పూటకి ఆ పూట వ్యాపారం చేసుకుంటే తప్ప వారికి పోటగడం అనే పరిస్థితి ఉందని అలాంటి వారికి అగ్ని ప్రమాదంలో 30 షాపులు అగ్ని ఆహుతి అవగా ఎనిమిది షాపులు వారు పూర్తిగా సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధ్యతలు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి

మాట్లాడుతున్న మాజీమంత్రి కాకాణి

సోమిరెడ్డి అవినీతిపై ప్రమాణానికి సిద్ధమా..?

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అవినీతిపై ప్రమాణానికి సిద్ధంగా ఉన్నారా అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు. సోమ వారం సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలంలో మనుబోలు, పిడూరుపాళెం, బద్దెవోలు గ్రామాలతో పాటు, పొదలకూరు మండలం, ప్రభగిరిపట్నం గ్రామంలో పర్యటించారు.ఆయన మాట్లా డుతూ అక్రమ అరెస్టులతో తెలుగుదేశం పార్టీ అడ్రస్సు గల్లంతు అవుతుందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 సీట్లతో పాటు, కందుకూరుతో సహా 11 స్థానాలలో తెలుగుదేశం పార్టీకి ఘోర పరాజయం. జరగనుం దన్నారు. గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు చేసే తప్పులను ఎత్తి చూపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించే ఒదుకు శక్తివంచన లేకుండా, కృషి చేస్తున్నా రన్నారు. . చంద్రబాబు ప్రజలకు ఎన్నో హామీ లిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత అరకొరగా కొన్ని హామీలను అమలు చేస్తూ, ప్రజ లను మభ్యపెడుతున్నారన్నారు. ఇళ్ల నిర్మాణాలపై సిబిఐ విచారణ వేయించాలన్నారు.

ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ డాక్టరు అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ డిఎస్పి జి.శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో 78 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించామన్నారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సిబ్బందికి సూచనలు చేశామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. తాము స్వీకరించిన ఫిర్యాదుల్లో ముఖ్యంగా తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ సంపాదించవచ్చు అని నమ్మించి మోసం చేశారని, ఫోన్ చేసి కుటుంబ సభ్యులను బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఉదయగిరి ఆనకట్టలో పడి తన కుమార్తె చనిపోయినట్లు పోలీసులు కేసు నమోదు చేశారని, అయితే తమ కుమార్తె మృతిపట్ల పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారన్నారు. దర్గామిట్ట పరిధికి చెందినటువంటి వ్యక్తి యొక్క భార్య గత రెండు వారాల క్రితం షాప్ కు వెళ్లి వస్తానని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని ఆచూకీ కనుగొని అప్పగించాలని ఫిర్యాదు చేశారని తెలిపారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని ,సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తా మన్నారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కె.సి.హెచ్. రామారావు,ఎస్‌బి డిఎస్పి శ్రీనివాసరావు, లీగల్ అడ్వయిజర్ టి.శ్రీనివాసులు రెడ్డి,ఎస్‌బి-2 సిఐ బి.శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైయినేజీ సమస్యకు పరిష్కారం చూపాలి



నినాదాలు చేస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

53 వ డివిజన్ పరిధిలో కలుషిత మంచినీటి సరఫరా దోమలు పారిశుధ్యం డ్రైనేజీ కోతులు, కుక్కలు తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 53వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు సచివాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సచివాలయం అడ్మిన్ సెక్రటరీ విజయకుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ, 53వ డివిజన్ నాయకులు షేక్ మహమ్మదా మాట్లాడుతూ 53 వ డివిజన్ పెన్నా నది వడ్డీనే ఉన్నప్పటికీ తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు అందే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కొళాయిలలో కలుషిత మంచినీరు సరఫరాఅవుతున్నదన్నారు. పారిశుద్ధ్యం డ్రైనేజీ అధ్వానంగా తయారయ్యి దోమలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. కోతులు కుక్కలు చెక్క పురుగులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. స్థానిక సచివాలయ సెక్రటరీకి పలుమార్లు తెలియజేసిన ఫలితం లేకుండా ఉన్నదన్నారు. ఉన్నతాధికారుల సమస్యల పరిష్కరి పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు .కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎం భార్గవి, లక్ష్మీ, షేక్ షాహీన్, రాజేశ్వరి, షబ్బీర సుశీలమ్మ, ధనమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

మందులపై జిఎస్‌టి తగ్గింపు

ప్రజాశక్తి-నెల్లూరు:జిఎస్టీ 2.0 వైద్య పర ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కొరకు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ వి సుజాత సోమవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా వైద్యచికిస్తాలు పొందుటకు నిత్యం ప్రజలు ఉపయోగించే మందులు వైద్య పరికరాలు అలాగే అత్యవసర మందులు అందుబాటుధరలో ఉండటానికి 12 శాతం నుండి 5 శాతం కు తగ్గినట్లు తెలిపారు. కొన్నిటిపై పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు వైద్య ఖర్చులు గణణీయంగా తగ్గాయన్నారు. ముఖ్యంగా చిన్నారుల, శిశు వులకు ఉపయోగించే నాప్కిన్లు లైనర్లు,ఫీడింగ్ బాటిల్స్ పై, వ్యక్తిగత ఆరోగ్య బీమా అంశాలు పై కూడా జిఎస్టీ పూర్తిగా మినహాయింపు లభించిందన్నారు. అలాగే క్యాన్సర్ కారకమైన పొగాకు ఉత్పత్తులకు ప్రస్తుతం ఉన్న జిఎస్టీ 28 శాతం నుంచి 40 శాతం కు పెరిగిందన్నారు. దీని వల్ల పొగాకు వినియోగం తగ్గుతుందని తద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిఎస్టీ తగ్గించడం వల్ల ఆరోగ్యమెరుగు కోసం సులువుగా చికిత్సలు అందుబాటులోకి వస్తాయని, ప్రజలు గుర్తించాలని పిలుపు నిచ్చారు. ఈ అంశంపై వైద్య శాఖ అధికారులు, సిబ్బంది ,డాక్టర్స్ ,సూపర్వైజరీ సిబ్బంది , ఎఎన్ఎం, ఆశ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి జిఎస్టి 2.0 సంస్కరణల అమలు వల్ల వైద్య రంగానికి సంబంధించిన ఆర్థిక పరమైన ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించవలేనని ఆదేశించారు.

ఓటు చోరీపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి -నెల్లూరు

స్థానిక జనార్ధన్ రెడ్డి కాలనీ లో ఓట్ చోరీపై సంతకాలు సేకరణ కార్యక్రమం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమా ర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నారప రెడ్డి మాట్లాడుతూ ఓట్ల అవకతవకలపై గత నాలుగు నెలలుగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం ఈ విషయంపై స్పందించడం లేదని, రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎలక్షన్ కమిషన్ను మోడీ తన గుప్పెట్లో పెట్టుకొని ఆడిస్తున్నారని దుయ్య బట్టారు. 54వ వార్డ్ ఇన్చార్జి డాక్టర్ నరసాపురం ప్రసాద్ సమక్షంలో జనార్ధన్ రెడ్డి కాలనీ లో ఉన్న ఇంటింటికి వెళ్లి దొంగ ఓట్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచుతూ, సంతకాల సేకరణ చేపట్టారు. ప్రతి కుటుంబంలో ఒక్కొక్కరికి రెండు, మూడేసి ఓట్లు వివిధ ప్రాంతాలలో ఉన్నాయని, కొంతమంది ఓట్లు పక్షపాతంగా ఎత్తివేసారని, ప్రజలందరూ ఓటింగ్ వ్యవస్థ పై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యబద్ధంగా తన విలువలను కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుధీర్, కాంగ్రెస్ యువ నాయకుడు అష్రఫ్, మీరా మొహిద్దీన్, గౌస్ మొహిద్దీన్, రసూల్, నరసింహ, నజీర్ తదితరులు పాల్గొన్నారు

వ్యవసాయ డ్రోన్లు పంపిణీ

ప్రజాశక్తి-దుత్తలూరు :వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సోమవారం దుత్తలూరు మండలం బ్రహ్మేశ్వరం గ్రామంలో అగ్రికల్చర్ మండల వ్యవ సాయ అధికారి మదన్‌మోహన్ ఆధ్వర్యంలో మాలకొండ స్వామి రైతు మిత్ర గ్రూపు సభ్యులకు సబ్సిడీ కింద డ్రోన్ పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మదన్ మోహన్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మందులు పిచికారి చేయాలనుకుంటే డ్రోన్ ద్వారా సులభతరంగా చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి పాముల సుబ్బరా యుడు, సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు, యూనియన్ బ్యాంక్ పిల్డ్ ఆఫీసర్ సొసైటీ సెక్రటరీ లోకనాథ్, ఈగ మాలకొండ రెడ్డి, పైలెట్ ఈగ మహేష్, వెంకట రెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్ర, మాల్యాద్రి, చేజర్ల పెంచల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి శ్రామికులందరూ 15లోగా ఈకెవైసి చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

అక్టోబరు 15వ తేదీలోగా గ్రామీణ ప్రాంతాలల్లోని ఉపాధి శ్రామికులందరూ తమ జాబ్ కార్డును ఈకెవైసి చేసుకోవాలని జిల్లా నీటి యాజమాన్యం సంస్థ పథకం సంచాలకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అనుసరించి ఉపాధి శ్రామికుల కుటుంబాలకు ప్రభుత్వం జారీ చేసిన జాబ్‌కార్డు 5 సంవత్సరాల వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ సమయం పూర్తియిన తరువాత ఈకెవైసి చేయించుకోని జాబు కార్డు పునరుద్ధరణ చేసుకోవచ్చున్నారు. ఉపాధి శ్రామికులు ఇటీవల తీయించుకున్న పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఆదార్ సర్వర్‌తో సరిపోల్చి అప్లోడ్ చేయించుకోని ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈ ప్రక్రియ ఏ విధంగా పూర్తి చేయాలో జిల్లా స్థాయి సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. నెట్‌వర్క్ లేని ప్రాంతాలల్లో ఉపాధి శ్రామికులు క్యాంపెయిన్ పద్ధతిలో నెట్‌వర్క్ ఉన్న ప్రాంతాలకు వెళ్ళి ఈ కెవైసి చేయించుకోవాలన్నారు.

పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంకు ప్రాధాన్యత కల్పించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

:ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పై ప్రాధాన్యత కల్పించాలని, ఇంగ్లీష్ మీడియం విద్యా పరిరక్షణ వేదిక నాయకులు కలెక్టరేట్ గ్రీవెన్స్ లో సోమవారం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ వేదిక నాయకులు దాదినబోయిన ఏడుకొండలు, ఈదర గోపీచంద్ లు మాట్లాడారు. ఇంగ్లీష్ మీడియం విద్యను కూటమి ప్రభుత్వం బలహీన పరుస్తున్నదని ఆరోపించారు. ట్యాబ్ , టోఫెల్ శిక్షణ, బైజూస్ కంటెంట్, సిబీఎస్సి సిలబస్ల ను తొలగించారని తెలిపారు. వీటిని వెంటనే వచ్చే విద్యా సంవత్సరం నుండైనా పునరుద్ధరించే చర్యలు తీసుకోవాలని కోరారు. తెలుగు మీడియం కు తాము వ్యతిరేకం కాదని తెలిపారు. తెలుగును ఒక భాషగా, ఇంటర్ డిగ్రీ వరకు కూడా ప్రవేశ పెట్టవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇకనైనా పునరాలోచన చేసి, ఇంగ్లీషు మీడియం బోధనలో ఉన్నత సాంకేతికతను తిరిగి ప్రవేశపెట్టి, పోటీ ప్రపంచంలో దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.

మున్సిపాలిటీ వార్డుల విభజన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం పట్టణం మున్సిపాలిటీ కావడంతో ప్రస్తుతం 20 వార్డులు ఉండగా మరో 7 వార్డులను పెంచుతున్నట్లుగా కమిషనర్ డి బాలకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరు పుర పరిపాలన శాఖ నుంచి మున్సిపాలిటీని పునరుద్దించేందుకు అనుమతులు వచ్చాయని సోమవారం కమిషనర్ బాలకష్ణ తెలిపారు. ప్రకటన తెలిపిన నాటినుండి 7 రోజుల లోపల అభ్యంతరాలు తెలియపరచేవారు వ్రాతపూర్వకంగా సంతకం చేసి 6-10-2025 సాయంత్రంలోగా మున్సిపాలిటీకి తెలియపరచా లన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో నోటీసు బోర్డులపై వివరాలు ఉంటాయన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

డ్రగ్స్, సైబర్ నేరాలు, హెల్మెట్ దారణల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రూరల్ డిఎస్ పి ఘట్టమనేని శ్రీనివాస్ రావుకు వినతి పత్రం అందజేశారు. స్థానిక జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో డిఎస్ పికు, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులుకు రహదారి భద్రతలపై అవగాహన తప్పనిసరి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలోని పలువురు యువత డ్రగ్స్ బారిన పడి బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా శాంతి భద్రతలను మరింతగా పటిష్టం చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.